# ప్రెస్ నోట్

**నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలి**

**రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐ.పి.ఎస్**

రాచకొండ కమిషనర్ తరుణ్ జోషి ఐ.పి.ఎస్ ఎల్బీనగర్ జోన్ డీసీపీ, ఎల్బీనగర్ ఏసిపి, ఇన్స్పెక్టర్లతో ఈ రోజు క్రైమ్ రివ్యూ మీటింగ్ కామినేని హాస్పిటల్ ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎల్బీనగర్ జోన్ లోని వివిధ స్టేషన్లలో నమోదైన పోక్సో కేసులు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు, పెండింగ్ గ్రేవ్ కేసుల విచారణ, మరియు ఇతర కేసుల విచారణ పురోగతి మీద సమీక్ష నిర్వహించారు.

ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ .. ఎల్బీనగర్ జోన్ పరిధిలో జరిగే నేరాలను అదుపులో ఉంచాలని, నేర నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదు చేయడానికి వచ్చే బాధితులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, వారి బాధలను ఓపికగా విని తగిన న్యాయం చేయాలని సూచించారు.

ఈ సమీక్షా సమావేశంలో ఎల్బీనగర్ జోన్ లోని ఆయా స్టేషన్ల సిబ్బంది యొక్క పనితీరు గురించి తెలుసుకున్నారు. వృద్ధులు, మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు, వారి ఫిర్యాదులకు తక్షణమే స్పందించి సత్వర న్యాయం చేకూర్చాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎల్బీ నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, ఎసిపిలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.





